


# కృప

**మూల వాక్యము:- 1కొరింథీ 15:10**

**అయినను నేనేమైయున్నానో అది దేవుని కృప వలననే అయియున్నాను.**

ఈ రోజు మనము బ్రతికియున్నాము అంటే కేవలము దేవుని కృప అని మనము ఒప్పుకోవాలి ఆయన కృప లేకపోతే మనము లేము. అయితే ఆయన చూపించిన కృపను మనము అర్థము చేసుకోవాలి.

కృప అనగా అర్హత లేని వారిని అర్హత దయచేసి సమస్తము సమకూర్చుడమే కృప. **ఉదా:-** దేవుని పోలిక చొప్పున సృజింపబడటానికి మనకు ఏమి అర్హత ఉంది. పరిశుద్ధాత్మను పొందుకోవడానికి నిరంతరము పాపము అనే బురదలో మునిగే వారికి ఏమి అర్హత ఉంది. అయినను దేవుడు తన మహా కృపచేత మనలను తన పోలిక చొప్పున చేసి, తన ఆత్మతో నింపినాడు. మన కోసం తన ఏకైక కుమారుని బలిగా అర్పించినాడు. ఇంతకుమించి ఏమి చేయాలి.

**అయోగ్యుని - యోగ్యునిగా**
**అపవిత్రుని - పవిత్రునిగా**
**దోషిని - నీతిమంతునిగా**
**పాపిని - పరలోక రాజ్య పౌరునిగా మార్చిన**
**ఆయన మహా కృపను గూర్చి ధ్యానిద్దాం.**

**దేవుడు అత్యంతకృప గలవాడు:- యోనా 4:2**

యెహోవా నేను నా దేశమందుండగా ఇట్లు జరుగునని నేననుకొంటిని గదా? అందువలననే నీవు కటాక్షమును జాలియును బహు శాంతమును అత్యంత కృపయు గల దేవుడైయుండి, పశ్చాత్తాపపడి కీడు చేయకమానుదువని నేను తెలిసికొని దానికి ముందుగానే తర్షీషునకు పారిపోతిని.

**కృపను జ్ఞాపకము చేయువాడు:- దాని 9:4**

నేను నా దేవుడైన యెహోవా యెదుట ప్రార్థన చేసి ఒప్పుకొన్నదేమనగా ప్రభువా, మహాత్మ్యము గలిగిన భీకరుడవగు దేవా, నీ ఆజ్ఞలను అనుసరించి నడుచు వారి యెడల నీ నిబంధనను నీ కృపను జ్ఞాపకము చేయువాడా,

**కృప చూపువాడు:- రోమా 10:12**

యూదుడని గ్రీసు దేశస్థుడని భేదము లేదు; ఒక్క ప్రభువే అందరికి ప్రభువైయుండి, తనకు ప్రార్థన చేయువారందరి యెడల కృప చూపుటకు ఐశ్వర్యవంతుడైయున్నాడు.

## ❖ దేవుడు చూపించు కృప ఎలాంటిది:-

**1. ఎంతో అమూల్యమైనది:- కీర్త 36:7**

దేవా, నీ కృప ఎంతో అమూల్యమైనది. నరులు నీ రెక్కల నీడను ఆశ్రయించుచున్నారు.

**2. ఉత్తమమైనది:- కీర్త 109:2**

యెహోవా ప్రభువా, నీ నామమును బట్టి నాకు సహాయము చేయుము. నీ కృప ఉత్తమమైనది గనుక నన్ను విడిపింపుము.

**3. జీవము కంటె ఉత్తమమైనది:- కీర్త 63:3**

నీ కృప జీవము కంటె ఉత్తమము. నా పెదవులు నిన్ను స్తుతించెను.

**4. ఆకాశమునంటుచున్నది:- కీర్త 36:5**

యెహోవా నీ కృప ఆకాశము నంటుచున్నది. నీ సత్యసంధత్వము అంతరిక్షమునంటుచున్నది.

**5. ఆకాశము కంటె ఎత్తయినది:- కీర్త 57:9**

నీ కృప ఆకాశము కంటె ఎత్తయినది. నీ సత్యము మేఘమండలము వరకు వ్యాపించియున్నది.

**కీర్త 108:4** యెహోవా నీ కృప ఆకాశముకంటె ఎత్తయినది. నీ సత్యము మేఘములంత ఎత్తుగానున్నది.

**6. నిత్యముండునది:- కీర్త 100:5**

యెహోవా దయాళుడు ఆయన కృప నిత్యముండును. ఆయన సత్యము తరతరములుండును.

**7. విడిచిపోనిది :- యెష 54:10**

పర్వతములు తొలగిపోయినను మెట్టలు తత్తరిల్లినను నా కృప నిన్ను విడిచిపోదు. సమాధాన విషయమైన నా నిబంధన తొలగిపోదు అని నీ యందు జాలిపడు యెహోవా సెలవిచ్చుచున్నాడు.

**యిర్మీ 31:3**:- చాలా కాలము క్రిందట యెహోవా నాకు ప్రత్యక్షమై యిట్లనెను శాశ్వతమైన ప్రేమతో నేను నిన్ను ప్రేమించుచున్నాను గనుక విడువక నీ యెడల కృపచూపుచున్నాను.

## ❖ కృప ఏమి చేస్తుంది:-

✓ **ఆవరించును:- కీర్త 32:10**

భక్తిహీనులకు అనేక వేదనలు కలుగుచున్నవి. యెహోవా యందు నమ్మికయుంచు వానిని కృప ఆవరించుచున్నది.

✓ **బలపరుచును:- కీర్త 94:18**

నా కాలు జారెనని నేననుకొనగా యెహోవా, నీ కృప నన్ను బలపరుచుచున్నది.

✓ **ఆదరించును:- కీర్త 119:76**

నీ సేవకునికి నీవిచ్చిన మాట చొప్పున నీ కృప నన్ను ఆదరించును గాక.

✓ **విస్తరిస్తుంది:- 2 కొరింథీ 9:8**

మరియు అన్నిటియందు ఎల్లప్పుడును మీలో మీరు సర్వసమృద్ధి గల వారై ఉత్తమమైన ప్రతి కార్యము చేయుటకు దేవుడు మా యెడల సమస్త విధములైన కృపను విస్తరింపచేయగలడు.

✓ **తోడుగా ఉంటుంది:- 2కొరింథీ 13:14**

ప్రభువైన యేసు క్రీస్తు కృపయు దేవుని ప్రేమయు పరిశుద్ధాత్మ సహవాసమును మీకందరికి తోడైయుండును గాక.

✓ **మనతో పాటు ప్రయాస పడుతుంది:- 1కొరింథీ 15:10**

అయినను నేనేమైయున్నానో అది దేవుని కృప వలననే అయియున్నాను. మరియు నాకు అనుగ్రహించబడిన ఆయన కృప నిష్ఫలము కాలేదు గాని వారందరి కంటే నేను ఎక్కువగా ప్రయాసపడితిని. ప్రయాసపడినది నేను కాను, నాకు తోడైయున్న దేవుని కృపయే.

❖ **కృప ఎవరికి అనుగ్రహించబడుతుంది:-**

**దీనులకు కృప :- 1పేతు 5:5**

చిన్నలారా, మీరు పెద్దలకు లోబడియుండుడి, మీరందరు ఎదుటి వాని యెడల దీనమనస్సు అను వస్త్రము ధరించుకొని మిమ్మును అలంకరించుకొనుడి; దేవుడు అహంకారులను ఎదిరించి దీనులకు కృప అనుగ్రహించును.

**దేవుని శాశ్వతమైన ప్రేమతో ప్రేమించువారికి కృప:- ఎఫెసీ 6:24**

మన ప్రభువైన యేసు క్రీస్తును శాశ్వతమైన ప్రేమతో ప్రేమించు వారికందరికిని కృప కలుగును గాక.

**ఇశ్రాయేలీయులకు కృప:- ఎజ్రా 3:11**

వీరు వంతు చొప్పున కూడి యెహోవా దయాళుడు, ఇశ్రాయేలీయుల విషయమై ఆయన కృప నిరంతరం నిలుచునని పాడుచు యెహోవాను స్తుతించిరి. మరియు యెహోవా మందిరము యొక్క పునాది వేయబడుట చూచి, జనులందరును గొప్ప శబ్దముతో యెహోవాకు స్తోత్రము చేసిరి.

**సమస్త మనుష్యులకు రక్షణకరమైన దేవుని కృప:- తీతు 2:11**

ఏలయనగా సమస్త మనుష్యులకు రక్షణకరమైన దేవుని కృప ప్రత్యక్షమై

**ప్రార్థన చేయువారందరికి కృప :- రోమా 10:12**

యూదుడని గ్రీసు దేశస్థుడని భేదము లేదు; ఒక్క ప్రభువే అందరికి ప్రభువై యుండి, తనకు ప్రార్థన చేయువారందరి యెడల కృప చూపుటకు ఐశ్వర్యవంతుడైయున్నాడు

❖ **దేవుని కృపను బట్టి మనమేమి చేయాలి:-**

**కృపను చూచి కృతజ్ఞతాస్తుతులు చెల్లించాలి:- 1కొరింథీ 1:4**

క్రీసు యేసు నందు మీకు అనుగ్రహింపబడిన దేవుని కృపను చూచి, మీ విషయమై నాదేవునికి ఎల్లప్పుడును కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను.

**కృపను చూచి సంతోషించి:- అ.కా 11:23** అతడు వచ్చి దేవుని కృపను చూచి సంతోషంచి, ప్రభువును స్థిర హృదయముతో హత్తుకొనవలెనని అందరిని హెచ్చరించెను.

**కృపను చూచి ప్రార్థించాలి:- 2కొరింథీ 9:14**

మరియు మీ ఎడల దేవుడు కనుపరచిన అత్యధికమైన కృపను చూచి, వారు మీ నిమిత్తమై ప్రార్థన చేయుచు మిమ్మును చూడవలెనని ఎక్కువ కోరిక గలవారైయున్నారు.

**కృపను ప్రచురించాలి:- కీర్త 92:2,3**

నీ నామమును కీర్తించుట మంచిది. ఉదయమున నీ కృపను ప్రతి రాత్రి నీ విశ్వాస్యతను పదితంతుల స్వరమండలముతోను గంభీర ధ్వని గల సితారాతోను ప్రచురించుట మంచిది.

**ఉత్సాహగానము చేయాలి:- కీర్త 59:16**

నీవు నాకు ఎత్తయిన కోటగా ఉన్నావు. ఆపద్దినమున నాకు ఆశ్రయముగా ఉన్నావు. నీ బలమును గూర్చి నేను కీర్తించెదను. ఉదయమున నీ కృపను గూర్చి ఉత్సాహగానము చేసెదను.

**ధ్యానించాలి:- కీర్త 48:9**

దేవా, మేము నీ ఆలయము నందు నీ కృపను ధ్యానించితిమి.

### ❖ కృపను గూర్చి ఏమి చేయకూడదు?

**కృపను వ్యర్థము చేసికొనవద్దు:- 2కొరింథీ 6:1**

కాగా మేమాయన తోడి పనివారమై మీరు పొందిన దేవుని కృపను వ్యర్థము చేసికొనవద్దని మిమ్మును వేడుకొనుచున్నాను.

**దుర్వినియోగపరచకూడదు:- యూదా1:4**

ఏలయనగా కొందరు రహస్యముగా జొరబడియున్నారు. వారు భక్తిహీనులై మనదేవుని కృపను కామాతురత్వమునకు దుర్వినియోగపరచుచు, మన అద్వితీయనాధుడును ప్రభువునైన యేసుక్రీస్తును విసర్జించియున్నారు. ఈ తీర్పు పొందుటకు వారు పూర్వమందే సూచింపబడిన వారు.

**ముగింపు:-**

పాత నిబంధన కాలంలో తప్పు చేసిన ప్రతిసారి దేవుడు తన ప్రజలను శిక్షించేవారు. కొన్ని సందర్భాలలో మరణానికి అప్ప చెప్పేవారు. కాని తన పోలిక చొప్పున చేసిన ప్రజలను ఆలాగున శిక్షించటం ఇష్టములేక శిక్షకు ప్రతిగా తనకు కృపను విస్తరింప చేసి మనలను బలపరుస్తూ, స్థిరపరుస్తూ ప్రతి సందర్భములో తోడుగా ఉంచినాడు.

అటువంటి అపరిమితమైన దేవుని కృప చేతనే మనము ఈ రోజు సజీవుల లెక్కలో ఉన్నాము. అటువంటి కృపను దుర్వినియోగం చేసుకోకుండా ఆ ప్రభువైన క్రీస్తు చూపించిన పరిశుద్ధ జీవన విధానంలో సాగిపోదాము..... **ఆయన రాకడ కొరకు సిద్ధపడుదాం...**

**అట్టి కృప పరిశుద్ధాత్మ దేవుడు మనకందరికి దయచేయును గాక ఆమేన్....**